1933

# East India's

Telugu Super

★ (IN TELUGU) ★

Sole Distributors :—

**Chamria Talkie Distributors**

20, VEPERY HIGH ROAD,

P. T., MADRAS.

Ramadasu (1933)
East India

# AWAIT RELEASE

EAST INDIA'S

COLOSSAL CONTRIBUTION

TO

1940

# MEENAKSHI KALYANAM

(IN TAMIL)

*Featuring*:

M. R. KRISHNAMURTHY
Miss. PREMAVATHI
,, P. R. MANGALAM
KALI N. RATNAM
and
various others of histrionic talents.

---

*Sole Distributors*:

**Chamria Talkie Distributors**

20, Vepery High Road,

**MADRAS.**

**Ramadasu (1933)**
**East India**

# రామదాసు

తెలుగు టాకీ

కలకత్తాలోనున్న ఈస్టు ఇండియా ఫిలిం కంపెనీవారిచే
తయారుచేయబడినది.

శ్రీమాన్ బళ్ళారి, ధర్మవరం గోపాలాచార్యులవారి
''రామదాసు'' నాటకమునుండి శబ్దచలన చిత్రమునకు
తగినట్లుగా కథాభాగము గైకొనబడినది.

ఆర్. సి. ఏ. ఫోటోఫోన్ శబ్దగ్రాహకయంత్రముపై
తయారుచేయబడినది.

డైరెక్టరు :—అక్తర్ నవాజ్

ఫోటోగ్రాఫర్ :—కృష్ణగోపాల్

శబ్దగ్రాహకులు :—ఆర్. సి. విల్‌మన్, సి. యన్. నిగం.

## పాత్రధారులు

| | | |
|---|---|---|
| రామదాసు | ... | ఆరణి సత్యనారాయణ |
| కబీరు | ... | ఘంటసాల రాధాకృష్ణయ్య |
| తానీషా | ... | నెల్లూరు నాగరాజరావు |
| ధర్మకర్త | ... | కె. శ్రీనివాసాచారి |
| అహమక్ | ... | వెంకటసుబ్బయ్య |
| రాముడు | ... | ఘంటసాల శేషయ్య |
| లక్ష్మణుడు | ... | యం. యస్. రంగరావు |
| కమలాంబ | ... | శ్రీమతి సరస్వతి |
| సితారాబేగం | ... | శ్రీమతి రాంపాప |

# కథా సంగ్రహము

ఆంధ్రదేశమున ఆంధ్రజాతి యున్నంతవఱకును ఈ దివ్యమూర్తుల కీర్తి మూర్తి పరిపూర్ణప్రకాశముతో వెలుగునంతటి ప్రఖ్యాతిని వీరు "భద్రాద్రి రామదాసు" అని సంపాదించినారు. మన యీ రామదాసు చరిత్ర కథానాయకుని నిజమగు పేరు కంచెర్ల గోపన్నగారు. ఈ భక్తుని యొక్క కథాభాగము చరిత్ర ననుసరించియున్నది. శ్రీరామసేవాతత్పరు డైన యీ రామదాసుచే నుద్ధరింపబడిన భద్రాచల శ్రీసీతారామ కల్యాణోత్సవములు నేటికిని లక్షోపలక్షల దైవభక్తులను ప్రతి వత్సరమును యోగ్యతానుసారముగా నాకర్షించుచున్నది. దేశచరిత్ర ననుసరించి గోలకొండ నబాబు తానీషాయొక్క యౌదార్యముచే మన యీ రామదాసుగారు భద్రాచలము తహశీల్దారుగా నుద్యోగమున ప్రవేశించినారు.

ఈ కథ నేలకొండపల్లిలో గోపన్నగారు తన భార్యాపుత్రులతో గూడి దేవపూజ నొనర్చు సందర్భమున ప్రారంభింపబడును. కొందఱు భక్తులు హరిభజనతో భద్రాద్రి (శ్రీరామనవమి)కి వెళ్లుచుండుటను జూచి వారితో కలిసి తానును భద్రాద్రికి వెళ్లును.

ఏ పర్వతరాజంబగుభద్రగిరి శ్రీ సీతారామలక్ష్మణులకు నెల వయ్యెనో అచ్చట వేనవేలు దైవభక్తులు గుమిగూడియుండుటను, గుడి ధర్మకర్తను చూచెదరు. దేవపూజ యొనర్పబడుచుండును.

కబీరు, మహమ్మదీయ ఫకీరు; గొప్ప దైవభక్తుడు. శ్రీరామనవమి నాడు జరుగు నుత్సవములను జూచుటకు తాను సంకల్పించుకొన్నవాడై హరిభక్తులతోగూడి భద్రగిరిపైకి వెళ్ళుటకు పూనుకొనెను. ధర్మకర్త

దలగువారు ఉత్సవమును జరుపుచుండెదరు. కబీరు తన మనస్సును శ్రీరామునిపై లీనమొనర్చి పాటపాడుకొనుచు పర్వతశిఖరమునొద్దకు వెళ్ళుచుండును. ధర్మకర్తకు కబీరు స్వరము వినబడినవెంటనే చకితుడగును. మహమ్మదీయుడు హిందూదేవాలయమున ప్రవేశించుటను జూచి ధర్మకర్త మిక్కిలి కోపోద్దీపితమానసుడయ్యెను. 'మాదేవుని పేరు నీ వుచ్చరింపరా' దనియు, 'దేవాలయమున బ్రవేశింపరా' దనియు, కబీరును గద్దించును. కబీరు గొప్ప దైవభక్తుడుగాన ధర్మకర్తయొక్క బెదరింపులకు జంకక, తా నేకాగ్రచిత్తముతో రామునే భజించుచుండును. ధర్మకర్తయు, నతని యనుచరులందఱును గూడి కబీరును ఆవలికి గెంటింప బూనుకొందురు. దైవభక్తుని నిట్లు అవమానించుట కనులార చూడజాలక గోపన్న మిక్కిలి విచారపడును. కబీరు సామాన్యవేషధారక దైవభక్తుడు కాడనియు, నిక్కంపు హరిభక్తు డనియు నెఱింగెను. గోపన్న ధర్మకర్తను శాంతింపుమని తెల్పి "నేను కబీరువద్దనే యుండెదను. నీ వుత్సవకార్యములను చూడబొ" మ్మని చెప్పెను. వెంటనే గోపన్న కబీరుయొక్క భగవత్ప్రసన్నత నెఱింగి మంత్రరాజమగు తారకమంత్రోపదేశము పొంది ప్రేమైకపాత్రుండగు శిష్యుం డయ్యెను. కబీరు కొండదిగి క్రిందికి ప్రయాణ మొనర్చిన వెంటనే ధర్మకర్త కొండపైకి వెళ్ళి శ్రీసీతారామలక్ష్మణుల విగ్రహంబుల గానక తత్తరపడి విచారించుచుండగా ఆ విగ్రహములు కబీరు హృదయంబున లీనమగుట చూచెదరు. ధర్మకర్త నడవడికవల్ల శ్రీరామునికి ఆగ్రహము కలిగి అదృశ్యుడయ్యెను. కావున మన మెల్లరముకూడి కబీరుపాదములపైబడి క్షమింప వేడుకొని ఎటులైనను మనదేవులను మన కిచ్చునట్లు ప్రార్థించి ధర్మకర్తను అతని పాదములపై బడవైచి క్షమించకోరుకొందము అని వారెల్లరు వెంటనే ధర్మకర్తను పిలుచుకొనివెళ్ళి కబీరును ప్రార్థించి తమ విగ్రహములు తమకు వచ్చునట్లు వేడుకొనగా కబీరు ననుగ్రహమున దేవతావిగ్రహములు

మరల తమ యథాస్థానమునకు వచ్చిచేరెను. ఎల్లరకు మిక్కిలి సంతోషమాయెను.

తానీషా దర్బారున సంగీతము, నాట్యము మొదలగు వినోద కార్యములతో ఆనందించుచుండగా భద్రాద్రిపౌరులు కొంద రేతెంచి తమ తాలూకాకు హిందూ తహశీల్ దారు నొకని ప్రసాదింపవలయునని కోరగా వెంటనే నబాబు తానీషా, అక్కన్నమంత్రితో నాలోచించి గోపన్నను భద్రాద్రితాలూకా తహశీలుదారుగా నియమించునట్లు తీర్మానించి తత్క్షణమే గోపన్నకు ఫర్మానా పంపిరి. ఫర్మానా అందిన వెంటనే గోపన్న భద్రాద్రితాలూకా తహసీల్ దారు ఉద్యోగమున ప్రవేశించెను.

నేలకొండపల్లె, గోపన్న గృహము. కబీరు అప్పుడప్పుడు గోపన్న గృహమునకు వచ్చుట ! వారు హిందూమత సంప్రదాయానుసారముగా గురుపూజ నొనర్చుట ! కబీరు గోపన్నకు "రామదాసు" గా నుండుమని నూతన నామకరణ మొనర్చుట !

కబీరు రామదాసుగృహమునుండి వెలువడినవెంటనే రాజసేవకు డొకడు ఫర్మానాతో రామదాసువద్దకు వచ్చి భద్రాద్రి తహశీలుదారు పనియందు నియమించినట్లు తెల్పుట !

రామదాసు భద్రాద్రికి ప్రయాణమగుట ! భద్రాద్రి పరిసరప్రాంతమున పౌరులు కొందఱు తప్పత్రాగి వినోదముగా కాలక్షేప మొనర్చు సందర్భమున రామదాసు వారిని చూచుట తటస్థించెను. సురత్రాగుట మంచిమార్గము కాదని వారికి హితమొసంగి, భద్రగిరిపైనున్న శ్రీరాముల వారి యాలయ నిర్మాణకార్యక్రమమునకై తనకు చేయూత నొసంగి ద్రవ్యము చందాలమూలమున వసూ లొనర్ప బోధించును.

రామదాసు పౌరుల చందాలవల్లను, సర్కారు ఖజానానుండి కొంత ద్రవ్యమును వెచ్చించి శ్రీరాములవారికి దేవాలయము నిర్మించి

నానావిధ కైంకర్యాదులకొఱకును, బ్రాహ్మణ సంతర్పణములకొఱకును ఆరులక్షలరూప్యముల వరకు వ్యయమొనర్చెను.

గోలకొండ తానీషాగారికి, సర్కారుద్రవ్యము వ్యయమొనర్చి దేవాలయ నిర్మాణాదులొనర్చెనని తెలియవచ్చెను. వెంటనే తానీషా భటులను పంపి, తత్క్షణము పైకము నివ్వమని కోరుడనియు, లేకున్న చెరబట్టి తన యాస్థానమునకు గొనిరండనియు ఆజ్ఞనొసంగెను. రామదాసు దర్బారునకు గొనిరాబడినపిమ్మట 'ఏడుదినములు గడువొసంగెదను; ఇంతలో నీ ద్రవ్యము నాకొసంగిన సరి! లేకున్న మరణదండన విధింతు' మని తెల్పెను. ఏడుదినములు రాత్రింబవళ్లు చెప్పరాని కఠిన దండనలకు రామదాసు లోనయ్యెను. రామదాసు శ్రీరాముని అనేక విధముల కష్టముల నివారణ మొనర్ప ప్రార్థించెను. శ్రీరాములకు కరుణ గలిగి తానీషా శయనాగారమున కేతెంచి ఆరులక్షలధన మొసంగి తన భక్తుని గాపాడును. అప్పుడు తానీషా రామదాసుయొక్క దైవభక్తికి మెచ్చి వెంటనే చెఱవిముక్తిచేయును. తానీషా రామదాసును అనేక విధములుగ క్షమాపణకోరును. గొప్పపదవుల నొసంగెద ననును. కాని రామదాసు వానిని సరకుగొనక మరల భద్రాద్రికి వెళ్ళి పూర్వమువలెనే శ్రీరామపాదసేవయందుండ సంకల్పించుకొని భార్యాపుత్రాదులతో వెడలి పోవును. దైవభక్తిగల నిజభక్తులకు శ్రీమన్నారాయణుడే దిక్కగును.

---

## 1

మాండ్‌గర్భ రాగము　　　ఆదితాళము

**కమలాంబ :—**

శ్రీరమణ-మృదుచరణ-స్మరమణా-పరమపురుష-రామ॥ శ్రీ॥
పావనచరణ-పతితపావన-పాపభంజన-పురుషోత్తమ-హే॥ శ్రీ॥

## 2

కాఫీ　　　ఆదితాళము

**బ్రాహ్మణులు :—**

దానవమర్దన, దశరథనందన, తామసభంజన, ధర్మగుణా।
తాపవిదారణ, తత్త్వవిచారణ, తాపసజనస్తుతిపారణా॥ రాఘ॥
జానకీనాయక, సత్యవిధాయక, జ్ఞానప్రదీపక, శ్రీపదకా।
సజ్జనరక్షక, సౌఖ్యప్రదాయక-సామజపతిపరిపాలకా॥ రాఘ॥

## 3

శంకరాభరణము

**రామదాసు :—**

సీ॥ భద్రాద్రిరఘురాము భజనకు జనుచుండ
బంధుమిత్రులయాజ్ఞ బడయ నేల?
జీవాత్మ భరియింప శ్రీవత్సధరు డుండఁ
దనువుపై మన కింత తమక మేల?
హరినామకీర్త నాహారపానము లుండ
నాకలిదప్పుల కడల నేల?
సాయుజ్యమును జెంద సాధనతతు లుండ
సంసారవహ్నిలో సమయ నేల?

గీ॥ భక్తిమీఱ గీర్తింపు డీ భద్రవాసు,
జేతులార బూజింపు డీ శ్రీనివాసు
జిత్తమార సేవింపు డీ చిద్విలాసు
రాణ యొప్పార జేయుడీ రామభజన॥

## 4

శంకరాభరణము ఆదితాళము

అందరు :—

రామరామరఘు-రామపరాత్పర-రావణసంహార-రణధీరా ।
రథాంగధరఘన-పతంగవాహన-రమారమణ నారాయణా॥ రామ॥

సారశీల సురలోలనిరంజన, సత్యపరాయణ సువిధానా ।
సరోజలోచన-సురేశపాలన, శరణ్యమునిబృందావనా॥ రామరామ॥

## 5

నాదనామక్రియ మిశ్రచాపు

రెడ్లు :—

స్వామిసేవ-సేయబోదము-నేడు సీతారాము సేవ సేయబోదము,
జానకమ్మ, లక్ష్మమన్న, చనువుతోడ రెండుదెసల
జానుగాను కొల్వ రామ-చంద్రు డెంత ముద్దుగాఱు. ౧

ఐదుజోళ్ళతలలవాని-నట్టె నేల గూల్చె నన్న
ఆదిమూర్తి బ్రహ్మమన్న-యందమైనదేవు డన్న. ౨

స్వామిసేవ-సేయబోదము
రాముసేవ-సేయబోదము
లక్ష్మన్న సేవ-సేయబోదము
సీతమ్మ సేవ-సేయబోదము॥ స్వామిసేవ॥

## 6

దాసరి :—

(1) ఏడుకొండలవాడ-వెంకటరమణ
ఏడుకొండలమధ్య-వెలగర గురుడా
అమ్మబోసిననూనె-అయ్య కర్పితము
అయ్యబోసిననూనె-అమ్మ కర్పితము.

(2) శ్రీరంగమన ఓబుళం-మనఓబుళం
చిన్న వా డుం డేస్థలం-రాతిమంటపాలు
గాలిగోపురాలు-చక్కనితలుపులు,
కంచుయిగుబ్బలు-చుట్టూప్రకారాలు
చుట్టూ కోనేళ్ళు-కాయల్ కర్పూరాలు
స్వామికి కొట్టేవాళ్లు-తీర్థప్రసాదాలు
తీసుక ఎల్లేవాళ్లు-దాసరికి వక్కణా
దాసరికి వస్త్రాలు-దానం చేసేవారు
కనరాద-వినరాద-తనరాద మోక్షంబు.

(3) నీ ప్రాదములు గంటిరా-రామ-నీ ప్రాదములు గంటిరా
నీ ప్రాదములు గంటి-నిను కనుల గనుకొంటి
ఏ ఏల నిన్ను మరువ-రామ-ఏ పొద్దు నిన్ను మరువ
కుడిభాగమున సీత-ఎడభాగమున రామ
వై భాగమున లక్ష్మణా-రామ.
నీ ప్రాదములు గంటిరా॥ గోవింద॥

## 7

హిందూస్థాని సురట ఆదితాళం

కబీరు :—

కహాఁ ఖాతిర్ సే, హాకదం, రాం రాం రాం
నహీ రహింగె కాయం, జహాఁ మే హం॥ కహాఁ॥

దౌలతె దునియా, తన్క ఖుషీ హై,
హోలతె సోచో, జాన్క కషీ హై,
జాలమె యిక్ సాక్, జాకె ఫసీహై,
జీ కుజురాత్, హోకె నజాత్, పాసె సూరత్ దేఖో భాయీ
బద్కా గజబ్-జంకా తలబ్, టల్నె సబబ్-దేఖో భాయీ
దేరీ న కర్, దిల్సే పుకార్, రాం రాం రాం॥ కహో॥

## 8

భీమ్‌పలాస్ ఆదితాళము

కబీరు :—

అఖల్ తేరి హుఈ గుంగురుయారో
కాహేకో గడబిడ కర్తా హై - బా బా.
మాన ప్రేమసే సాహెబరాజీ
యహాంహి రామజి మిల్తా హై
భైటేహి రామజి మిల్తా హై
సోతేహి రామజి మిల్తా హై॥ అఖ॥
ఘణ, ఘణ, ఘణ, ఘంటా భాజే.
యహాంహ్ క్యా రామజి, బహిరా హై
రఘో నిరంతర ప్రేమప్రభూ సే
నాచత గావత ఆతా హై
ఘుంకుత, ఘుంకుత ఆతా హై
ఘుంకుత, ఘుంకుత ఆతా హై బా బా॥ అఖల్॥

## 9

కబీరు :— త్రిశగతి

మై గులాం-మై గులాం-మై గులాం తేరా
మై గులాం-తేరా తూ హై సాహేబ-మేరా॥ మై॥

ఏక్ రోటి-దే లంగోటి-ద్వారా తేరా-పావో.
కామ క్రోధ ఛోడ కరణ్-హరిగుణగావో.
రూప్ నహీ-రంగ నహీ-వర్ణ నహీ-భాయీ.
నిరంజన-నిరాకార-నిర్మలాకార॥ మై॥

## 10

అసావేరి ఆదితాళము

కబీరు: —

దర్శన్ దేప్-రామా-తేరాసాథ హై హం
దాశరథే తేరా-చరణకమలకే॥ దర్శన్॥
జానకీనాథా-దయా కరో హం పర్-మనో హమారా భజన్-
రాం రాం సీతారాం-రావణ సంహర సీతారాం.
జానకి రమణా సీతారాం-దానవ హరణా సీతారాం-
పంకజనయనా సీతారాం-పన్నగశయనా సీతారాం
భద్రగిరీశా సీతారాం-భవ్యవిలాసా సీతారాం॥ దర్శన్॥

## 11

యమన్ కల్యాణి త్రిశగతి

కబీరు :—

యాద కరో అల్లా అల్లా యాద కరో తుమే-
ధ్యాన కరో జపా కరో రే
రామ రహీం కా భేద న పాయా-
దోరోజీ కీ దునియా ఝూటీ హై॥

## 12

కబీరు :— శ్రీరాగము

ఉ॥ ఏమహనీయ తేజుడు, మునీంద్రనియోగము సిద్ధిజేసి సు
ప్రేమ చెలంగగన్ మునివరేణ్యువధూటి నహల్యగాచి సీ

తామహిళామణిన్ హరవిధాతలు మెచ్చగ నుద్వహించె నా
రాముని బంక్తికంధరవిరాముని గొల్వుము రామదాసు వై॥

## 13

### కళ్యాణి

**దాసు :—**

రాముడె తండ్రి నాజనని రాముడె బంధుడు రామచంద్రుడే
రాముడె మిత్రుడుం గురువు రాఘవుడే పరదైవతం బగుం
రాముడె నాకుదిక్కు రఘురాముడె రక్షకు డాప్తుడౌను శ్రీ
రాముని పాదపద్మమె నిరంతర మెంతు మదిం రామదాసునై॥

## 14

### తోడి

:—

॥ చోరులు గోరని నిధియై
పేరాసను జెందుఖలులు ప్రేమింపనిదై
శ్రీరాముని గారామున
నోరామా! యనుచు బిలువ నో! యనవలయున్!

## 15

### వరాళిరాగము ఆదితాళము

**రామదాసు :—**

ఏడ నున్నాడో భద్రాద్రివాసు డేడనున్నాడో
నాపాలిరాము డేడ నున్నాడో॥
ఏడ నున్నాడో జాడదెలియరాదు
నాడు గజేంద్రునికీడు బాపినస్వామి॥ ఏడ॥
ద్రోణిబాణజ్వాల దాకిన బాలునికి
ప్రాణ మిచ్చిన జగత్ప్రాణరక్షకుడు॥ ఏడ॥

పాంచాలిసభలోను భంగమొందిననాడు
వంచనలేకయే వలువలిచ్చిన తండ్రి॥ ఏడ॥
దూర్వాసు దుగ్రహముతో ధర్మసుతు జూడ
నిర్వహించిననవనీతచోరకుం॥ ఏడ।
అక్షయమున శ్రీభద్రాచలమందున
సాక్షాత్కరించిన జగదేకవీరుం॥ ఏడ॥

## 16

కాఫి ఆదితాళము

కబీరు :—

జో తుహి జో సమాయియే-సైనసే దయా కరో
తు హై మేరె సాతెసాత్-హరిహరి గావో గావో ॥జో॥
తుహి నిరంజన్ తుహి నిరంకార్-తేరా
నామరామనామ-కరత భజన్-బారెబారో ॥జో॥

## 17

జల్సాసీను :—

వహ్వాయి సారాయి-వడుపైనసారాయి
బువ్వద్దు పెదబాబు-బుడ్డి ఏక్ రూపాయి
సప్తసముద్రాలు సారాయికావాల-పిల్లకాల్వ లన్ని కల్లునీళ్లు కావాల
దీన్ని తాగిచూడు-దీన్ని మజాచూడు-దీన్ని తాగితే బలేహుషారికల్గుతాది
జోర్, రాగాన్కి-పద్యాన్కి-శ్లోకం చద్వడాన్కి-
రామచిల్కదిలా గుండుకూత-ఎంతోకల్గుండు
ఖంటాన్కి మోత-సానెక్ కల్వడాన్కి-దొడ్లల్లో
దూరడాన్కి-తన్నుల్కి తింటాన్కి-అన్నిటికి
కొన్నిటికి-డడ్డినికి-డాకినికి-దీన్కి తాగిచూడు॥ వహ్వా॥

13

గమక్-దీని దూఫ్రగముక్-ఇక దీన్కి
దిలేదు-ఏక్ దఫా దీన్కి ముద్దాత్తే-బల్
నేస్తది మాకి-ఖల్ మజా చేస్తది మీకి॥ దీని॥

18

సు :— ధన్యాసి

శా॥ లేదా కళ్యాణ నిధి యా సీతామనోనాథుడే
తోడై యెడబాయకుండు, ఘనుడా నాగేంద్రసంసేవ్యుడే
చేతోభీతి నడంచు దివ్యకరుణాసింధుండు నా రాముడే
యేతెంతుగా నిపొమ్ము, రాజకడకో యెచ్చోటికో పుణ్యుడా!

19

రామదాసు :— శ్రీరాగము

మ॥ యమపాశంబును ఖండ ఖండములుగా నామూల భిన్నంబుగా
సమయంజేయుచు, దివ్యమోక్షపదవిన్ సంధింప గల్పద్రుమై
విమలంబౌ రఘురామనామము మదిన్ వేడ్కార నే వేళయున్
తమకం బేచి భజించువారలను పిత్రాళ్లింక బంధించునా?

20

అఠాణా

రామదాసు :—

సీ॥ శ్రీకృష్ణుడను పేరు! చెన్నార ధరణిపై
జలజాక్షు డెచ్చోట జనన మొందె
బాణనందన యుషాబాలను బెండ్లాడ
ననిరుద్ధు డెచ్చోట నణగియుండె?
సంయుక్త కలవాణి సత్యగ్రహంబుచే
తమకౌన నెచ్చోట తపముజేసె?
ఆత్మస్వతంత్రంబు నందియున్ విధిచేత
మహనీయు లెచ్చోట మరుగువడిరి?

కీ॥ అట్టిపావనంబగుశాల యలఘుశీల
మలవడినవారికే వలనగువిశాల
లోల, పుణ్యలీల లొనర్చు నాలవాల
మై వెలయుచుండు చెఱసాల కదర నేల.

## 21

నాదనామక్రియ ఆదితాళము

రామదాసు :—

ఏతీరున నను దయచూచెదవో ఇనవంశోత్తమ రామా
నాతరమా-భవసాగర మీదను-నళినదళేక్షణ రామ ॥ఏ॥
శ్రీరఘునందన సీతారమణా-శ్రితజనపోషక రామ
కారుణ్యాలయ-భక్తవరద-నను కన్నది కానుపు రామ ॥ఏ॥
క్రూరకర్మములు-నేరక జేసితి-నేరము లెంచకు రామ
దారిద్ర్యము పరిహారము సేయవే-దైవశిఖామణి రామ ॥ఏ॥

## 22

యమన్ ఆదితాళము

రామదాసు :—

రామరామ జే-రాజా రామ్-రామరామ జే-సీతారామ్
శబ్దబిందువై-చరాచరమై-జ్యోతిర్మయమై
వాఙ్మయమై ॥రామరామ॥
ఆది అంతములేని-అకలంకుడవై-నాదబిందువై
సదానందమై ॥రామ॥

## 23

కల్యాణి ద్రుపద్

ప్రార్థన :—

పరబ్రహ్మ-పరమేశ్వర-పురుషోత్తమ సదానంద ॥పర॥

పరంజ్యోతి-పరాత్పర-పతితపావన-స్వప్రకాశ
వరదాయక సకలలోక-వంచితసుఖదాప్రమేయ
పాహి-పాహి-మాంపాహి ॥పరా॥

## 24

కాంభోజి రాగము          అటతాళము

ఇక్ష్వాకుకులతిలక యికనైన బలుకవె రామచంద్రా
నన్ను రక్షింపు మిక యో రఘుకులతిలక శ్రీరామచంద్రా ॥ఇ॥

చుట్టుప్రాకారములు సొంపుతో గట్టిస్తి రామచంద్రా
ఈ ప్రాకారమునకు బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

గోపురమంటపాల్కు దురుగ గట్టిస్తి రామచంద్రా
నన్ను క్రొత్తగ జూడక నిత్తటి క్రోపము రామచంద్రా॥ ఇ॥

భరతునకు చేయిస్తి పచ్చలపతకము రామచంద్రా
ఈ పతకమునకు బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

శత్రుఘ్నునకు నేను జేయిస్తి మొలత్రాడు రామచంద్రా
ఆ మొలత్రాటికిబట్టె మొహరీలు పదివేలు రామచంద్రా॥ ఇ॥

లక్ష్మణునకు జేయిస్తి ముత్యాలపతకము రామచంద్రా
ఈ పతకమునకు బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

సీతమ్మకు జేయిస్తి చింతాకు పతకము రామచంద్రా
ఈ పతకమునకుబట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

వాహనములుమీకు వరుసతో జేయిస్తి రామచంద్రా
జగన్మోహన సంకెళ్లు వేసిరి కాళ్ళకు రామచంద్రా॥ ఇ॥

కలికతురాయి నీకు పొలుపుగ జేయిస్తి రామచంద్రా
నీవు కులుకుచు దిరిగద వెవరబ్బసొమ్మని రామచంద్రా॥ ఇ॥

మీ తండ్రి దశరథమహారాజు పెట్టెనా రామచంద్రా
లేక మీ మామ జనకమహారాజు బంపెనా రామచంద్రా॥ ఇ॥

Ramadasu (1933)
East India

అబ్బ! తిట్టితి నని యాయాస పడవద్దు రామచంద్రా
ఈ దెబ్బలకోర్వక అబ్బ తిట్టితి నయ్య రామచంద్రా॥ ఇ॥

యేటికి జల్లిన నీళ్ళాయె నాబ్రతుకు రామచంద్రా
నేను అధమునాలికన్నా నన్యాయమైతిని రామచంద్రా॥ ఇ॥

సర్కారుపైకము తృణముగ నెంచితి రామచంద్రా
ఈ దెప్పరమును గాచి యప్పు దీర్చుమయ్య రామచంద్రా॥ ఇ॥

కౌసల్యపుత్రుడ దశరథతనయుడ రామచంద్రా
కావు క్షేమముగ భద్రాద్రిలో నెలకొన్న శ్రీరామచంద్రా॥ ఇ॥

భక్తుల నందరి పరిపాలించే శ్రీరామచంద్రా
నీవు క్షేమముగ శ్రీరామదాసుని నేలుము రామచంద్రా॥ ఇ॥

శ్లో॥ జయతు జయతు మన్త్రం జన్మసాఫల్యమన్త్రం
జననమరణభీతిక్లేశవిచ్ఛేదమన్త్రం
సకలనిగమమన్త్రం సర్వశాస్త్రైకమన్త్రం
రఘుపతినిజమన్త్రం రామరామేతి మన్త్రమ్

The Jupiter Press, Madras.

Ramadasu (1933)
East India

# BOOK IT NOW

## RUNNING WITH PACKED HOUSES

*Direction:*

## C. PULLAYYA

# VARAVIKRAYAM

## (IN TELUGU)

*Featuring:*

Miss. PUSHPAVALLI
" BHANUMATHI
Etc.

All your favourite outstanding personalities.

---

*Sole Distributors:*

## Chamria Talkie Distributors.

20, Vepery High Road,

MADRAS.

Ramadasu (1933)
East India

# NOW READY FOR BOOKING

| | | | |
|---|---|---|---|
| 1 | MUMTAZ BEGAM | *Hindi Urdu* | Akhteri, Mazhar Gulhamid, Pahelwan, etc. |
| 2 | ABEHAYAT | „ | Noorjahan, Padma, Nazir, Athar, etc. |
| 3 | CHANDRA-GUPTA | „ | Sabita, Gulhamid, Nazir, Mazhar, etc. |
| 4 | SEETA | „ | Mrs. Khote, Mukhtar Begam, Tembe, K. C. Dey, Prithwiraj, etc. |
| 5 | KISMAT-KA-KASOTI | „ | Noorjahan, Iqbal, Khalil, K. C. Dey. etc. |
| 6 | AURAT-KA-PAYAR | „ | Mukhtar Begam, Bachan, Mazhar, etc. |
| 7 | RADHA-KRISHNA | „ | Sabita, Angurbala, Indubala, Dhiraj, etc. |
| 8 | NALA-DAMAYANTI | „ | Muktar Begam, Akhteri, Narbada Sanker, etc. |
| 9 | KING FOR A DAY | „ | Akhteri, Sabita, Radha, Mazhar, Athar, etc. |
| 10 | SULTANA | „ | Zarina, Indubala, Gulhamid, Mazharkhan. |
| 11 | RAJNATI | „ | |
| 12 | ALI BABA | „ | |
| 13 | ALLAUDDIN | „ | |
| 14 | GARIB-KI-DUNIA | „ | Kajjan, Cooper, Violet, Gulam, Hussen, etc. |
| 15 | HINDUSTAN | „ | Mukhtar Begam, Rosy, A. R. Kabuli, Narbada Shanker, Panchotia, etc. |
| 16 | LAILA-MAJNU | „ | Kajjan, Nissar, Kabuli, Shaila, etc. |
| 17 | SHAKUNTALA | „ | „ „ Shaila, Lila, etc. |
| 18 | INDRA-SABHA | „ | „ „ Rosy, Lila, etc. |
| 19 | GULRU ZARINA | „ | „ „ etc. |
| 20 | HARISCHANDRA | „ | Sharifa, Nawab, etc. |
| 21 | BILWA-MANGAL | „ | Kajjan, Cooper, Narbada Shanker, etc. |
| 22 | BHARTI BALAK | „ | Cooper, Mohan, etc. |
| 23 | NOORANI MOTI | „ | Khalil, Hadi, Jilloo, Mustari, etc. |
| 24 | BRIDEGROOMS WANTED | „ | Miss Nargis, and Vijayakumar. |
| 25 | RAMAYANA | *Tamil* | T. P. Rajalakshmi, Mr. T. S. Mani, etc. |
| 26 | PRAHLAD | „ | P. Saradambal (Golden Co.), Master Krishnamoorty. |
| 27 | SITA VANAVAS | „ | T. Rukmani of Trichur, C. V. V. Pantulu Iyer, etc. |
| 28 | LAKSHMI THE HARIJAN GIRL | „ | |

*Sole Distributors:*

## CHAMRIA TALKIE DISTRIBUTORS

**20, Vepery High Road, Madras.**

The Jupiter Press, Madras.